

# బీర్ల ధరలు 15% పెంపు

ధరల సవరణకు ప్రభుత్వం అనుమతి


రూ.20-30 వరకు పెరిగే అవకాశం

› 10


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

## పసిడి ఎగిసె

ఒక్కరోజే రూ.2,430 పెరిగిన తులం ధర

ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.88,500కు చేరిక

› 8


మంగళవారం TUESDAY 11.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 247 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

మంగళవారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 6-16. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి సాయంత్రం 6-55 వరకు. నక్షత్రం: పుష్యమి సాయంత్రం 6-34 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 3-22 నుంచి సాయంత్రం 4-48 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-03 నుంచి ఉదయం 9-49 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 12-05 వరకు. అమృతకాలం: పగలు 12-00 నుంచి పగలు 1-39 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




# కౌరవ పాలనపై కురుక్షేత్రమిది

- అరాచకాలు, దుర్మార్గాల దుర్యోధన పాలన రేవంత్‌ది
- వాటిపై భూపోరాటం అనే యుద్ధం చేస్తున్న రైతులు
- ముఖ్యమంత్రి ఆరాటమంతా అల్లుడు, అదానీ కోసమే
- రేవంత్‌రెడ్డీ.. దమ్ముంటే రాజీనామా చేసి నిలబడు!
- బీఆర్ఎస్‌కు 50 వేల మెజార్టీకన్నా ఒక్క ఓటు తగ్గినా రాజకీయ సన్యాసం తీసుకుంటా! నువ్వు సిద్ధమా?
- అడ్డిమార్ గుడ్డిదెబ్బలా నీకు సీఎం కుర్చీ దక్కింది..
- రైతుల పొలాల్లో కాదు.. నీ భూమిలో కంపెనీలు పెట్టు
- ఎక్కడ చూసినా కాంగ్రెస్ పాలనపై తిట్ల దండకమే
- రైతులందరికీ రూ.17,500 బాకీ పడిన సర్కారు
- టకీ టకీమని పడ్తయన్న రైతుభరోసా డబ్బు లేవి?
- సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- నారాయణపేట జిల్లా కోస్గిలో రైతు నిరసన దీక్ష
- కొడంగల్ గడ్డపై బీఆర్ఎస్ నేతకు అపూర్వ స్వాగతం
- దారిపొడవునా కేటీఆర్‌కు హారతి పట్టిన జనం



లగచర్ల భూబాధిత రైతులు పాత్లావత్ జ్యోతి-ప్రవీణ్‌నాయక్ బిడ్డకు 'భూమి'గా నామకరణం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో పార్టీ నేతలు పట్నం నరేందర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి

## పోరాటాల పురిటిబిడ్డ.. భూమి!

- లగచర్ల 'సినతల్లి' పాత్లావత్ జ్యోతి బిడ్డకు కేటీఆర్ నామకరణం
- భూపోరాటాల నడుమ పుట్టిన బిడ్డకు 'భూమి నాయక్'గా పేరు
- లక్షల చప్పట్ల మధ్య పేరు పెట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ › 2

ఏడాదిగా నవ్వడమే మరిచిపోయిన లగచర్ల మురిసింది! తమ భూమి కోసం సర్కారుతో, రాజకీయ దళారులతో, పోలీసులతో లడాయి చేస్తున్న జనంలో.. చాలారోజుల తర్వాత ఆనందం వెల్లివిరిసింది. వారి నవ్వుల్లో ఒక 'గులాబీ రంగు' ధైర్యం కనిపించింది. లగచర్ల గిరిజన పోరాటానికి భుజం కలిపినట్టుగానే.. బాధిత, పీడితుల పక్షాన నిలిచి ఎందాకైనా కొట్లాడుతామని రైతుదీక్ష ద్వారా బీఆర్ఎస్ భరోసా కలిగించింది.

ముఖ్యమంత్రి రేవంత్ సొంతగడ్డపై బీఆర్ఎస్ తొడగొట్టింది. కొడంగల్ నియోజకవర్గంలో నిలబడి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రణగర్జన చేశారు. ఆయనకు అడుగడుగునా జనం నుంచి అపూర్వ ఆదరణ, ఘనస్వాగతం లభించాయి. నిరసన దీక్షకు వచ్చిన ఫార్మా బాధితులు.. ముందున్న లగచర్ల గిరిజనులు.. వేదిక మీదున్న పట్నం వంటి నేతలు.. అందరూ కాంగ్రెస్ సర్కారు కర్కశానికి బాధితులే. కేసులు, జైళ్ల మధ్య రోజులతరబడి నలిగినవాళ్లే. సర్కారుపై మర్లవడ్డ జనం ఇంకా చల్లబడలేదనడానికి, మళ్లీ మరుగుతున్నారనడానికి కోస్గి సభ ఓ సంకేతం! ఓ హెచ్చరిక!!

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'కౌరవుల రాజు దుర్యోధనుడు ఏట్లయితే దుర్మార్గాలు, అరాచకాలు చేసిండో అట్లాగే సంవత్సర కాలంగా ఇక్కడ ఒక దుర్యోధనుడు పరిపాలిస్తున్నడు.. ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన అరాచకాలపై జరుగుతున్న భూపోరాటం కురుక్షేత్ర యుద్ధాన్ని తలపిస్తున్నది.' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. కొడంగల్ ఆడబిడ్డలు అన్యాయానికి ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో సోమవారం నిర్వహించిన రైతు నిరసన దీక్షలో కేటీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు. కొడంగల్‌లో 14 నెలల నుంచి కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నదని చెప్పారు. 'మీరంతా నాడు ఎంతో ఆశతో మా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయితే మా ప్రాంతం బాగుపడ్తదని ఓట్లేసి గెలిపించిండ్రు.. మరి ఈ 14 నెలల్లో రేవంత్‌రెడ్డి ఎవరి కోసం పనిచేస్తున్నడో ఒక్కసారి ఆలోచించాలె' అని సూచించారు. కోస్గికి వస్తుంటే దారిలో లగచర్ల పరిధి ప్రారంభమని పెద్ద బోర్డు కనిపించిందని, అక్కడ ఆగి చూస్తే పచ్చని వరి పంటలు.. బ్రహ్మాండంగా విస్తరించి ఉన్నాయని చెప్పారు. కొడంగల్ భూముల్లో తొండలు కూడా గుడ్లు పెట్టయని రేవంత్‌రెడ్డి అన్నారని, ముఖ్యమంత్రి ఎవరైనా ఇలా అబద్ధం చెప్తరా అని నిలదీశారు. 'రైతు బంధు రానోళ్లు, రుణమాఫీ కానోళ్లు చేతులెత్తండి అనడంతో పెద్దఎత్తున › 2వ పేజీలో

## కోర్టు ఆదేశాలంటే లెక్కలేదా?

- 2008 డీఎస్సీ నియామకాల్లో జాప్యంపై హైకోర్టు సీరియస్ › 10
- 3 రోజుల్లో పూర్తిచేస్తామన్న ప్రభుత్వం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 64

Ex Farm Live Bird kg 97 | Dressed with Skin kg 173

Retail Live Bird kg 119 | Skin Less kg 196

Conditions Apply

Issued in the interest of consumers



IIFL FINANCE

కల మీది. గోల్డ్ లోన్ మాది.

% తక్కువ వడ్డీ రేట్లు*

*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి

63 9111 9111


# రీజనబుల్ టైం అంటే ఎంత?

## మీ డిక్షనరీ చూసి చెప్పండి!

- ఇప్పటికే 10 నెలలు గడిచింది.. ఇంకా గడువు కావాలా?
- ఇది ప్రజాస్వామ్య హక్కుల అంశమని గుర్తుంచుకోవాలి
- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు ప్రశ్న
- 4 రోజుల్లో వివరణ ఇవ్వాలని అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశం
- విచారణ 18కి వాయిదా వేసిన అత్యున్నత న్యాయస్థానం



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): సముచిత సమయం (రీజనబుల్ టైం) అంటే ఎంతకాలమో డిక్షనరీ (నిఘంటువు) చూసి చెప్పాలని పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాఖలైన కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదు అందుకుని ఏకంగా పది నెలలు గడిచిన తర్వాత కూడా వివరాలు తెలుసుకుని చెప్పేందుకు గడువు కావాలని కోరడం ఏమిటని ఆక్షేపించింది. మనం ప్రజాసామ్యంలో ఉన్నామని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించింది. ఇది ప్రజాస్వామ్య హక్కుల అంశమని గుర్తు చేసింది. చట్టసభకు ఒక పార్టీ తరపున గెలుపొంది మరోపార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకొనే విషయమై కాలయాపన సబబు కాదని హితవు చెప్పింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది నెలలుగా అంటే గత ఏడాది మార్చిలో స్పీకర్ కార్యాలయం ఫిర్యాదులను అందుకుంటే ఇప్పటివరకు వాటిపై ఎలాంటి పురోగతి ఉందో చెప్పడానికి రీజనబుల్ టైం కావాలని కోరడం తగదని వ్యాఖ్యానించింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై 'స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలి..' అంటూ హైకోర్టు ఇచ్చిన › 10వ పేజీలో



## 42% బీసీ కోటా ఇవ్వాల్సిందే!

- ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- లేదంటే ప్రజాయుద్ధానికి బీసీలు సిద్ధం › 5
- కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- రాజ్యాంగ సవరణకు బీజేపీ పూనుకోవాలి
- బీఆర్ఎస్ సహా అన్ని పక్షాలూ ఒత్తిడి పెంచాలి
- నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య

## బీసీ రిజర్వేషన్లలో కోత!

- ప్రస్తుతమున్న శాతం కన్నా తక్కువగా కోటా
- రాష్ట్ర ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదిక
- సుప్రీంకోర్టు నిబంధనల మేరకు స్థిరీకరణ › 5
- బీసీ సంఘాల నేతల్లో రగలిన ఆగ్రహజ్వాల
- నేడు భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం: జాజుల

## కాలేజీల్లో తెలంగాణ దేశంలోనే నంబర్ 2

- 2021-22 లెక్కలతో నీతి ఆయోగ్ నివేదిక
- కేసీఆర్ పాలన సాధించిన మరో ఘనత
- ప్రతి లక్ష మంది విద్యార్థులకు అత్యధిక కాలేజీలున్న రాష్ట్రాల్లో రెండో స్థానం › 8
- గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో ఐదో స్థానం
- రాష్ట్రాల్లో ఉన్నత విద్యపై సమగ్ర నివేదిక

## ఆర్టీసీ చర్చలకు సర్కారు బ్రేక్

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను చూపించి వచ్చే నెల 8 వరకు వాయిదా › 6
- ప్రభుత్వం, యాజమాన్యం తీరుపై ఆర్టీసీ జేఏసీ ఆగ్రహం
- సంఘాలతో చర్చించాక భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడి



## బతకలేకపోతున్నం!

- రోజంతా కష్టపడినా ఆటో కిరాయి 200 కూడా వస్తలేవు
- అద్దె ఎట్ల ఎల్లాలె? ఫీజులెట్ల కట్టాలె? ఇల్లెట్ల నడవాలె?
- నరకం చూస్తున్నం.. సావు తప్ప మాకు వేరే దిక్కులేదు
- మాలాంటోళ్లను రోడ్డునపడేసిన ఈ పాలన మాకొద్దు!
- హరీశ్ వద్ద ఆటోడ్రైవర్ మల్లయ్య కన్నీటిపర్యంతం › 6